# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 20, జూన్ 2024 | 16 పేజీలు




## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



16లో...

# కమీషన్‌ల లొల్లి

- కదులుతున్న పీఠాలు
- తలలు పట్టుకుంటున్న జిల్లా సహకార సంస్థ అధికారులు

**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్ళకు శ్రీకారం చుట్టి సహకార సంఘాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోళ్ళకు పచ్చజెండా ఊపింది. గత 7 యేండ్లుగా యాదాద్రిభువనగిరి జిల్లాలో ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యానికి అందుబాటులోనే గిట్టుబాటు ధర సహకార సంఘాలకు ధాన్యం కొనుగోళ్ళు బాధ్యతలను అప్పగించింది. ధాన్యం కొనుగోలు చేసినందుకు ప్రభుత్వం నుంచి కొనుగోళ్ళ నిర్వహణలను చేపట్టిన సహకార సంఘాలకు ప్రతి సీజన్‌లో లక్షలాది రూపాయలు కమీషన్ రూపేణా అందుతున్నాయి. ఇదిలా ఉంటే 2017 నుంచి 2022 -2023 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.6234 వేల కోట్ల విలువ గల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేశారు. ఇందుకు గాను ప్రభుత్వం నుంచి కమీషన్ రూపంగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సుమారుగా రూ.91 కోట్లలను సహకార సంఘాలకు, ఐకేపీ నిర్వహకులకు కమీషన్ రూపకంగా నిధులను విడుదల చేసింది.

2లో...







## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి
# అవకాశాల కల్పనే లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా రూ.2,324 కోట్లతో ఐటిఐ కళాశాలల ఆధునీకరణ
- ఐటిఐ కళాశాలతో విద్యార్థులకు నైపుణ్యం, ఉపాధి ఉద్యోగాలు
- మినీ స్టేడియం నిర్మాణానికి రూ.కోటి మంజూరు
- గత పాలకులు 2 లక్షల ఉద్యోగాల ఖాళీలు నింపలేదు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్/ హుజూర్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నూతనంగా రూ.40 కోట్లతో నిర్మించనున్న ఐటిఐ కళాశాల భవ న నిర్మాణ సముదాయానికి ఆయన ఎంపి రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ఉద్యోగాలు కావాలనే నిరుద్యోగుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.2,324 కోట్లతో రాష్ట్రంలోని ఐటిఐ కళాశాలల ఆధునీకీకరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

16వ పేజీలో...



# అంగన్‌వాడిల్లో ఆంగ్ల మాధ్యమం

- ఈ విద్యా సంవత్సరం నుండి అమలు
- ఏకరూప దుస్తుల పంపిణీకి చర్యలు
- జిల్లాకు చేరిన వస్త్రాలు
- యూనిఫామ్ కుట్టే పనిలో మహిళా సంఘాలు
- కొత్తగా ప్రియదర్శిని పుస్తకం రూపకల్పన

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు నాణ్యమైన విద్యను బోధించేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో చేరే విధంగా చర్యలు తీసుకుంటుంది. ఆరు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి పౌష్టికాహారము అందించడంతోపాటు విద్య బోధిస్తున్నారు. కేంద్రాల బలోపేతంలో భాగంగా ప్రభుత్వాలు మరో అడుగు ముందుకేసి కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెడుతున్నట్లు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అధికారులు ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు.

2వ పేజీలో...






# కమీషన్‌ల లొల్లి

మొదటి పేజీ తరువాయి

కాగా .. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ప్రతి సీజన్‌లో ధాన్యం ఖరీదు చేసినందుకు గాను క్వింటాలకు రూ.32 చొప్పున కమీషన్ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఎటువంటి ఆర్థిక పరిపుష్టి లేని సహకార సంఘాలకు లక్షలాది రూపాయలు సహకార సంఘాలకు అందుతుండడంతో జిల్లాలోని కొన్ని సహకార సంఘాలలోని పాలకవర్గాల సభ్యులకు, చైర్మన్‌లకు సమన్వయ లోపం ఏర్పడి పదవి గండాన్ని వెంటాడి సంఘటనలు లేకపోలేదు. ఒక్కొక్క సహకార సంఘానికి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.50లక్షల పై చిలుకు వరిధాన్యాన్ని అమ్మిన కమీషన్ అందడంతో ఇచ్చిన కమీషన్‌తో ఇతరాత్ర అభివృద్ధి పనులు చేపట్టినట్లు రికార్డులు సృష్టిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో చేసిన ఖర్చులకు భిన్నమైన రికార్డులు నెలకొనడంతో నేరుగా కొంతమంది డైరెక్టర్‌లు పూర్తి ఆధారాలతో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. విచారణ జరపాల్సిన ఆ శాఖ ఉన్నతాధికారులు అటువైపు దృష్టి సారించకపోతుండడంతో చైర్మన్‌ల కుర్చీలను దించాలనే పాచికలు వేసి ముందుకు కదులుతుండడంతో జిల్లాలో కొంతమంది చైర్మన్‌ల పదవి గండాన్ని కొని తెచ్చుకున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా సహకార సంఘాలకు లక్షలు విలువ చేసే నిధులు వరిధాన్యం కొనుగోలు కమీషన్ రూపకంగా జమ అవుతుండడంతో వచ్చిన డబ్బును ఎలా ఖర్చు చేయాలనే సందిగ్ధంలో కొట్టుమిట్లాడుతున్నారు. జిల్లాలో కొంతమంది చైర్మన్‌లు పాలకవర్గంలో వాస్తవ వివరాలు వెల్లడించకుండా తమ పేరు మీదనే తీర్మాణాలు చేసుకుంటూ కాంట్రాక్ట్ పనులకు శ్రీకారం చుట్టడమే పాలకవర్గాలకు పదవి గండాన్ని కొనితెచ్చుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వాస్తవంగా పాలకవర్గంలో వచ్చిన అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనులను పాలకవర్గ సభ్యుల పేరు మీద తీర్మాణాలు చేయడమే కాకుండా అందుకు సంబంధించిన కాంట్రాక్ట్ పనులు చేస్తూ ఎంపీల రికార్డుకు శ్రీకారం చుట్టడంతో అడ్డంగా అధికారులకు దొరికిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా 2019 -2020 78 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 832973 క్వింటాల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 2019 -2020లో రబీ పంట కాలంలో రూ.343.22కోట్ల విలువ చేసే 1870419 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 2020 -2021 ఖరీఫ్ పంట కాలంలో 121 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.209.18 కోట్లు విలువ చేసే వరిధాన్యాన్ని, 2021 -2022 వానాకాలం సీజన్‌లో 186 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.324.49 కోట్లు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు 2021 - 2022 యాసంగి సీజన్‌లో 197 కొనుగోలు కేంద్రాల ద్వారా 283.02 కోట్లు విలువ చేసే ధాన్యాన్ని 2022 -2023 ఖరీఫ్ సీజన్‌లో 211 కొనుగోలు కేంద్రాల ద్వారా 398 కోట్లు విలువ చేసే ధాన్యాన్ని, 2022 -2023 వానాకాలంలో 489.25కోట్లను విలువ చేసే ధాన్యాన్ని 2022 -2023 రబీ కాలంలో రూ.593.30కోట్ల విలువ చేసే ధాన్యాన్ని ఖీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వం నుంచి ప్రతి క్వింటాల వరి ధాన్యాన్ని తూకం వేసినందుకు ప్రభుత్వం నుంచి క్వింటాకు రూ.32 చొప్పున ఇప్పటి వరకు జిల్లాలో 9.12లక్షల కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు జమ అయ్యాయి. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు 2017 -2018 నుంచి 35,96,559 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేయడంతో అందుకు గాను ప్రభుత్వం రూ.6234 కోట్ల 9126431లు రైతులకు చెల్లించగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు కమీషన్ రూపకంగా రూ.91కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. వచ్చిన నిధులతో దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే కోణంలో కొంతమంది చైర్మన్‌లు అమాయక డైరెక్టర్‌లతో సంతకాలు పెట్టించుకుని తన పేరిటనే కాంట్రాక్ట్ పనులను తీర్మాణాలు చేసుకుంటూ దర్జాగా పనులు చేస్తుండడమే పదవి గండాలు వెంటాడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిధులను ఖర్చు చేస్తున్నారన్న ఫిర్యాదులపై విచారణ జరపడానికి జిల్లా ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం అడుగు ముందుకు వేయలేక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సహకార సంఘాలకు విడుదల చేస్తున్న ధాన్యం కమీషన్‌లపై సమగ్ర దృష్టి సారించకపోతే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందే తప్ప ప్రజలకు ఉపయోగపడని వాతావరణంపై ఏ మేరకు దృష్టి సారిస్తారో వేచి చూడాల్సిందే.

# అంగన్‌వాడిల్లో ఆంగ్ల మాధ్యమం

మొదటి పేజీ తరువాయి

ఈ విద్యా సంవత్సరం ఏకరూప దుస్తులను చిన్నారులకు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా జిల్లాలకు వస్త్రాలు చేరాయి. యూనిఫాం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడంతో ప్రస్తుతము వారు అదే పనిలో ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 ప్రాజెక్టులు ఉన్నాయి. 4,203 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో 9 ప్రాజెక్టుల పరిధిలో 2,093 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు ప్రాజెక్టుల పరిధిలో 1,209 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఈ విద్యా సంవత్సరం ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించి చిన్నారులంతా కేంద్రాలకు ఆకర్షితులయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్, మధ్యాహ్న భోజనం తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లో కూడా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడితే మంచి ఫలితాలు వస్తాయని ఆశించి ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. నర్సరీ నుంచి ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయనున్నారు. ఈ మేరకు పుస్తకాలను కూడా రూపొందిస్తున్నారు. చిన్నారులకు తేలికగా అర్థమయ్యే రీతిలో పుస్తకాలను తయారు చేస్తున్నారు. గతంలో తంగేడు పువ్వు, పాలపిట్ట పుస్తకాలు ఉండేవి. వాటి స్థానంలో ప్రియదర్శిని అనే కొత్త పుస్తకాన్ని తయారు చేశారు. గతంలో రెండు పుస్తకాలు ఉండగా ప్రస్తుతము ఒక పుస్తకం మాత్రమే ఉంటుంది. ప్రియదర్శిని పుస్తకంలో ఆటలు, పాటలు కథల రూపంలో చిన్నారులకు సులువుగా అర్థమయ్యే విధంగా తయారు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. పుస్తకాలను ముద్రించి పంపిణీకి సిద్ధంగా ఉంచారు. జూలై మాసంలో యూనిఫామ్ అందజేసేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటున్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చే క్రమంలో మొదటగా మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ విద్యా సంవత్సరం నుంచి యూనిఫామ్ అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యూనిఫామ్ కుట్టే కార్యక్రమం ప్రారంభం కావడంతో అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. నిర్ణయించిన సమయానికి కుట్టే పని పూర్తి చేసి చిన్నారులకు పంపిణీ చేసేలా పర్యవేక్షిస్తున్నారు. ఆయా జిల్లాల డీఆర్డీఏ శాఖల ద్వారా వస్త్రాలను మహిళా సంఘాలకు అప్పగించి కుట్టిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వము ఏ విధంగా చర్యలు తీసుకుంటుందో పాఠశాలలను బలోపేతం చేసేలా కార్యక్రమాలు రూపొందిస్తుందో అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో కూడా వినూత్న విధానాలను ప్రవేశపెట్టి కేంద్రాల బలోపేతానికి పాలకులు కృషి చేస్తున్నారు. మంచి ఫలితాలను రాబట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముందుకు సాగుతున్నారు.

# కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు



**హెల్త్ కార్డులతో సహ డిమాండ్లన్నీ పరిష్కరిస్తాం**

**టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో**

**రాష్ట్ర సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి**

**మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం జూన్ 19 ప్రభాతవార్త :** జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మం లోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లుగా జర్నలిస్టులు భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల మంజూరైనప్పటికీ కోర్టులో వివాదం ఉందని, వాటి ద్వారా క్లియరెన్స్ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీడియా అకాడమీ ఛైర్మన్‌గా ఐజెయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని నియమించామన్నారు. ఆయన జర్నలిస్టుల సమస్యలపై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారని అన్నారు. వారితో చర్చించి జర్నలిస్టుల ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో ఒక సమగ్రమైన పాలసీని తీసుకొస్తున్నామని అన్నారు. ముందుగా ఖమ్మం నగరంలో ఇదివరకే జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపునకు ఒక జీఓ ఇచ్చారని, ఆ జీఓ అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికీ దానిని పరిష్కరించి కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. జీఓ ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని ఆయన అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి : కె.శ్రీనివాసరెడ్డి**

**వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా అకాడమీ ఛైర్మన్**



కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖ మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చోవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పుకునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్థానం అయిపోయిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనే ఒక మంచి ఉద్దేశమున్న వ్యక్తి సమాచార శాఖా మంత్రి కావడం సంతోషకరమన్నారు. దేశంలో మోడల్ ప్రెస్‌క్లబ్ అనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారని అన్నారు. ఆ బిల్లును న్యాయకోవిదులు, ఐఎఎస్ అధికారులు కలిసి రూపొందించారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదే తరహా బిల్లును తెలంగాణ రాష్ట్రంలో అమలులోకి తేవాలని సూచించారు. గత ప్రభుత్వం అకాడమీకి వంద కోట్లు కేటాయించినట్లు తాను ఓ పత్రికల్లో చదివానని, తాను ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత అది నిజం కాదని తేలిందని, ఇలాంటి అవాస్తవపు ప్రకటనలు మానుకోవాలని హితవుపలికారు. జర్నలిస్టు ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాల్లో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్ల తర్వాత తనను మళ్లీ ప్రెస్ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సభలో ఐజెయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలో ఉందని, నిత్యం దాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జర్నలిస్టు వ్యవస్థ స్వేచ్ఛగా సాగాలన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజెయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఐజెయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్ము, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజెయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంఏ మాజిద్, ఐజెయూ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి వెంకటేశ్వర్లు, ఏ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

ః ఎస్ఎఫ్ఐ

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 19:***

ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలోని సుందరయ్య భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఫీజులు దోపిడికి పాల్పడుతున్నారన్నారు. పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపై, పర్మిషన్ లేని పాఠశాలలపై, సీబీఎస్ సిలబస్ పేరుతో తల్లి తండ్రులను మోసం చేస్తున్న వారిపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థలు ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలుతుకున్నాయని, ప్రభుత్వాలు, పాలకులు మారిన పేద మద్య తరగతి విద్యార్థుల జీవితాలు మారడం లేదన్నారు. విద్యా




హక్కుచట్టం అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శి నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, చందు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

***నూతనకల్,19జూన్,ప్రభాతవార్త:***





చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండా మురళి(52) రోజువారిగా తాపి పనికి సూర్యాపేట జిల్లా కేంద్రానికి తన ద్విచక్రవాహనంపై వెళ్లి వస్తుంటాడని,ఈ క్రమంలో గత 15 రోజుల క్రితం సూర్యాపేట నుండి తిరుగు ప్రయాణంలో ఎర్రపహాడ్ గ్రామానికి వస్తుండగా, నెమ్మికల్ సమీపంలో యాక్సిడెంట్ జరగడంతో తీవ్ర గాయాలుకాగా,చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.చికిత్స పొందుతూ మురళి బుధవారం మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య , కుమారుడు ఉన్నట్లు వారు తెలిపారు.

# హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

ః చైర్మన్ యడవల్లి అనుమపనరేందర్‌రెడ్డి

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 19:***

హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, పాలక వర్గ ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయానలి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని అమె అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా 2023-24 అర్థిక సంవత్సర సవరణ బడ్జెట్, 2024-25 అర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో సభ్యులంతా ఏకగ్రీవంగా అమోదం తెలిపారు. అయా వార్డులలోని కౌన్సిలర్లు వారి వార్డుల్లో నెలకొన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళఅంజనేయులు, కమీషనర్ ఎండీ మున్వర్అలీ,




కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్‌నాయక్, నల్లగొండ సుధాకర్, నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణి, ఎల్లమ్మ, కోఅప్షన్ సభ్యులు చాపల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 19:***



అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్‌గాంధీకి శుబాకాంక్షలు తెలియజేసి కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ అంజనేయులు, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, పొదిల కృష్ణ, చెరుపల్లి ముత్యాలు, యడవల్లి రాంబాబు, ప్రసాద్‌నాయక్, గడ్డం రమణయ్య, అలుగుల రమణారెడ్డి, పాంపాటి శ్రీనివాస్, ఎల్లమ్మ, బాబుద్దీన్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి శేఖర్, నామని సుధాకర్, ఊర వెంకటయ్య, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



***పెన్‌పహాడ్,19జూన్,ప్రభాతవార్త:***

కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మాజి అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని లింగాల గ్రామంలో పార్టీ జిల్లా నాయకులు దొంగరి గోపి కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకోసం దేశ నలుమూలలా పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకుని నిరంతరం ప్రజలకోసం పని చేసే నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు.అనంతరం బాణాసంచా భారీగా కాల్చి కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు,ప్రజలకు పంపిణి చేశారు. పేదలకు, విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జూకూరి గాంధీ, దొంగరి రత్నమాల, పిన్నని సందీప్‌కుమార్, నాయకులు జూకూరి అంజయ్య, దాచేపల్లి యాదగిరి, మామిడి చంద్రంగౌడ్, యేసురాజు, వెంకన్న, చింతపమల్ల నవీన్, నాగేష్, సలిగంటి అంజయ్య,నర్సిరెడ్డి,వెంకటరెడ్డి, పోలూరాజు ,శ్రీహరి, సైదులు, భిక్షం, ముత్తయ్య,యాదగిరి, తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

***డిండి, జూన్ 19,ప్రభాతవార్త***



డిండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, వృద్దులకు అరటిపండ్లు పంచి వేడుకలను రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, వెంకటేష్, ఎంపీటీసీ వెంకటయ్య, రాములు, పోలం లక్ష్మణ్, భీముడు, మల్లేష్,వంగాల లక్ష్మారెడ్డి, షేక్ ఉమర్, షేక్ రహీమ్,మహ్మద్ ఖయ్యూమ్, కలీం,కాంపల్లి హుస్సేన్, వేణు గోపాల్ ,అజయ్, బాలయ్య, గౌస్, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

***పెన్‌పహాడ్,19జూన్,ప్రభాతవార్త:***



మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆడేపు కృష్ణయ్య,నారాయణ,ఈరమ్మ కుటుంబాలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి,మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వారి మృతి కుటంబాలకు తీరని లోటన్నారు. పరామర్శించినవారిలో నారాయణ గూడెం, నాగులపహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, ఒగ్గు దేవయ్య, నాయకులు మండలి పిచ్చయ్య, నారాయణ కృష్ణారెడ్డి,గార్లపాటి వెంకట్‌రెడ్డి, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

***మహబూబాబాద్, ప్రభాతవార్త***


అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలిం తలకు, పిల్లలకు పౌష్టికాహారం అంద జేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమా ॅసింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరును క్రమంతప్పకుండా నమోదు చేయాలన్నారు. పిల్లల ఎత్తు, పెరుగుదల, శారీరక, మానసిక ఎదుగు దలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ యాక్టివిటిస్‌లో పిల్లల ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రొత్సహించా లన్నారు. కేంద్రాల్లో పంపిణీ చేసే కొడిగ్రుడ్లు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సామ్, మామ్ పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణతో కూడిన పౌష్టికాహారాన్ని అందిం చాలని సూచించారు. ఎక్కడా కూడా నిర్లక్ష్యం వహించరాదని ప్రతి అంగ న్వాడి కేంద్రంలో తనిఖీలు నిర్వహించాలని, అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సిడిపివోలు, అంగన్వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు. ఈ విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు 48000వేల రూపాయల ఉపకార వేతనం లభిస్తుందని తెలిపారు. ఈ మేరకు సాయి, స్నేహిత్, గౌతమ్, స్ఫూర్తి, కీర్తన, విద్యార్థులు ఈ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

## పోస్టర్‌లు విడుదల

నడిగూడెం,జూన్19, (ప్రభాతవార్త :



నేడు నిర్వహించే జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవానికి సంబంధించి పోస్టర్‌లను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగేందర్‌రావు, ఎంపీపీ యాపాకుల జ్యోతి, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, వైస్‌ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, త్రిపురవరం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కోదాడ (ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు ఆధ్వర్యం లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ చింత కుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్నేని బాబు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కౌన్సిలర్లతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు వారికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో గంధం యాదగిరి, షాబుద్దీన్, తేప్పని శ్రీను, బాగ్దాద్, భాజాన్, ఫయాజ్, ముస్తఫా, దాదావాలి, బాబా, షఫీ, ఖలీల్ పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### -సిఐ పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్,జూన్19,(ప్రభాతవార్త

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ ఎవో ఎన్.తిరు పతిరెడ్డితో కలసి పట్టణంలోని కణికంఠ ఏజెన్సిస్, భవాని ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్, శ్రీ రాఘవేంద్ర అగ్రిమాల్ విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించోద్దని అలా చేస్తే వారి షాప్ లైసెన్స్ రద్దు చేసి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి వాటికి రసీదులు తీసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

త్రిపురారం,19జూన్,(ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందబల కళ్యాన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అశేషంగా పాల్గొన్న భక్త జనకోటి స్వామివారి కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించారు.అనంతరం దాతల సహకారంతో మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రరెడ్డి,పావనగుండ్ల నారాయణ,మట్టయాచారి ,తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతులతో ఖాళీలను భర్తీ చేయండి

త్రిపురారం,19జూన్,(ప్రభాతవార్త:



విద్యాశాఖలో ఇటీవల చేపట్టిన పదోన్నతుల్లో పారదర్శకత పాటించి ఖాళీలన్ని భర్తీ చేయాలని బంజారా గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు.బుధవారం ఈ మేరకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతుల కల్పనలో సీనియార్టిని పరిగణలోకి తీసుకోకుండా కొన్ని చోట్ల అసంబంధ విధానాన్ని అవలంభిస్తూ 15 రోజుల్లోనే ఖాళీలన్ని పదోన్నతులతో భర్తీ చేయమనడం సమంజసం కాదన్నారు. ఉపాధ్యాయుల అర్హత సీనియార్టీని బట్టి పదోన్నతులలో ఒకటికంటే ఎక్కువ అర్హతలు ఉన్న వారికి ఐచ్చికాలు ఇవ్వాలని, మిగిలిన ఖాళీలను సీనియర్లతో భర్తీ చేయాలన్నారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండదా పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి అర్హులైనవారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్,పిఎస్ చెన్నాయిపాలెం ప్రధానో పాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,శంకర్ నాయక్, నరసింహస్వామి, శ్రీనివాస్,దుర్గా మల్లేశ్వరి,శ్రీదేవి, సుజాత,విజయలక్ష్మి,తదితరులు ఉన్నారు.

## ముంపు ప్రాంతవాసులకి ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

### కోర్సా నర్సింహామూర్తి

వెంకటాపురం(నూగూరు),జూన్19,(ప్రభాతవార్త:

వర్షాకాలం ముంపుకి గురైయ్యే ప్రాంతాల్లో నివసించే వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వరదల సమయంలో చాల ఏజెన్సీ గ్రామాలు ముంపుకి గురికావడంతో తీవ్రిబ్బందులు ఏదుర్కోంటున్నారు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షులు కోర్సా నర్సింహామూర్తి డిమాండ్ చేశారు.దీనిపై మండల ప్రత్యేకఅధికారి స్వర్ణలతకి యాకన్నగూడెం గ్రామస్తులు భుధవారం నాడు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రక్కనే ఉన్న గోదావరి ఉప్పొంగడంతో తమ గ్రామం ముంపుకి గురి అవుతుంది అని అలా అయిన ప్రతిసారి తమ గ్రామానికి అనుకోని ఉన్న అడవిలో తలదాచుకుంటున్నాం అని తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని తమకి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని భవిష్యత్‌లో పైన కట్టబోతున్న ప్రాజెక్ట్‌లు పూర్తి అయితే పూర్తిగా ముంపుకి గురి అవు తాయి అన్నారు ఇదే విషయం పై తాహశీల్దార్ వీరభద్రప్రసాద్,ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎంపివో హన్మంతులకు సైతం వినతిపత్రాలు అందజేశారు ఈకార్య క్రమంలో జివీస్ రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి,ఏఎన్ఎస్ కార్య దర్శి కుంజా మహేష్ యాకన్నగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలపై రాజీలేని పోరు

నడిగూడెం,జూన్19, (ప్రభాతవార్త :



కోదాడ డివిజన్ సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి బాదె రాము 5వ వర్ధంతిని మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అట్టి డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మాట్లాడుతూ .. ప్రజా ఉద్యమాలలో రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన రాము పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని అన్నారు. ఎన్నో నిర్బంధాలను తట్టుకుని విప్లవోద్యమాలలో కొనసాగారని అన్నారు. ప్రజా సంఘాల్లో పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగారని అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ళ నవీన్, సహాయ కార్యదర్శి నర్సింహారావు, మేకల కనకారావు, శ్రీను, గుండు నగేష్, నాగమణి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తులతో అధిక ఆదాయం

నడిగూడెం,జూన్19, (ప్రభాతవార్త :



సేంద్రియ ఉత్పత్తులతో అధిక ఆదాయం పొందవచ్చునని అభ్యుదయ రైతు వాసికర్ల శేషుకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం రైతు వేదికలో నాబార్డ్ ఆర్థిక సహాయంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయం శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేపట్టాలన్నారు. రసాయన ఎరువులు వాడకుండా అందుబాటులో లభించే సహజ వనరులు ఉపయోగించే పద్ధతులు పాటించాలని అన్నారు. సేంద్రియ పద్ధతులతో పంట సాగు చేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. పంటలను ఆశించే చీడపీడల నివారణకు వివిధ కషాయాలు తయారు చేసి విక్రయించి స్వయం ఉపాధి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సంస్థ ప్రతినిధి డా.కొండారెడ్డి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పటిష్ట బందోబస్తు

### -డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్,జూన్19,(ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి ఉర్సు ఉత్సవాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఈదులపూసపల్లిలోని హజ్రత్ ఇమామ్ షావలి దర్గాను వారు దర్శించుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. ఈ పవిత్రమైన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయన వెంట రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, ఎస్సై రహమత్‌అలీ, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది విజయ్, బాపూజి కిషన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*నార్కట్‌పల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,భారత యువజన కాంగ్రెస్ మరియు భారత జాతీయ విద్యార్థి యునియన్‌లకు చైర్ పర్సన్ మరియు అఖిల భారత కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవాం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో మండల ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు హాజరయి రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు చేస్తున్న కృషిని కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి మిఠాయిలను పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ అరాచక పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికి ఆయన నేతృత్వంలో చేసిన ప్రచారం వల్లనే తెలంగాణ ప్రజలు నేడు హాయిగా ఊపిరి పీల్చుకోగలుగుత్నూరని అన్నారు.సోనియా గాంధి, రాహుల్ గాంధీల మార్గదర్శనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర



ప్రజలకు ఉత్తమ సేవలందించడంతో పాటు సమస్యలను పరిష్కరిస్తూ ఆరుగ్యాంటీలను అమలు చేస్తారని అన్నారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, లింగయ్య, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి

*కేతేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:*



సోమవారం నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం గ్రీవెన్స్ సెల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం కేతేపల్లిలో ఉదయం 10.30ని.ల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మండల ప్రత్యేక అధికారి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అందరు మండల స్థాయి అధికారులు,




పంచాయతీ కార్యదర్శులు పాల్గొని అర్జీలు స్వీకరించి రశీదు కూడా ఇవ్వబడును. ఇట్టి దరఖాస్తు 15 రోజులలో పరిష్కరించబడును. ఇట్టి ప్రజావాణి నిర్వహణ కొరకు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎస్ఓ, తహాశీల్దార్, ఎంపిడివో, ఎంపివో, ఏఈ, ట్రాన్స్‌కో, ఏపిఎం, ఈసి, పిఎస్, ఎఫ్ఏస్ పాల్గొన్నారు. సమావేశం తరువాత కేతేపల్లి గ్రామ పరిధిలో ఉన్న విత్తన దుకాణాలను తనిఖీ చేసి ప్రస్తుత వానకాలానికి సంబంధించిన పత్తి అమ్మకాల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని మండల ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఏఓ పాల్గొన్నారు.

## యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఇటీవలి ప్రాణాలు కోల్పోయిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,అక్కెనపల్లి మాజి ఎంపిటిసి, మాజి పాల సంఘం, నీటి సంఘం చైర్మన్, మాజి వార్డు సభ్యులు కొమ్ము యాదయ్య తాను నిర్వహించిన పదవులను ఎంతో నిబద్ధతతో నిర్వహించడమే కాకుండా పార్టీకు అతీతంగా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అక్కెనపల్లి బిఆర్ఎస్ నాయకులు కసిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.బుధవారం కొమ్ము యాదయ్య దశదిన కర్మ సందర్భంగా కార్యక్రమానికి హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక



సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు శిరబోయిన రాజు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె.జహంగీర్, బాలెంల వంశీ, సోషల్ మీడియా ఆర్గనైజర్ మర్రి దేవేందర్ యాదవ్, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి భవన్ కోసం స్థలం అందజేత

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :*

చిట్యాల మున్సిపాలిటీలో రెడ్డి సంక్షేమ సంఘం భవన్ నిర్మాణానికి గాను 202 గజాల ప్లాటును రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బలి శివశంకర్ రెడ్డి శ్వేత దంపతులు అందజేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఎంఎస్ రెడ్డి కాలనీలో గల 202 చదరపు గజాల స్థలాన్ని రెడ్డి భవన్ నిర్మాణానికి గాను బుధవారం నల్లగొండలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు బొబ్బలి పాండు రెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి, పాటి మాధవరెడ్డి, వరకాంతం శ్రీనివాస్‌రెడ్డి, వరకాంతం నరేందర్‌రెడ్డి, జగిని బిక్షంరెడ్డి, కాకులారపు బొరారెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, కందాటి కృష్ణారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఉట్కూరి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :*

జాతీయ నులిపురుగుల దినోత్సవం నేడు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అజార్ అహ్మద్ తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మందులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్

*వరంగల్, ప్రభాతవార్త:*

వరంగల్ పోలీస్ కమీషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూప్ 1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజ మహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమీష నరేట్ సిసిఎస్ ఏసీపీగాను మహబూబాబాద్ డిఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపా లపల్లి జిల్లా వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేసారు.




## యాదయ్యకు నివాళులు అర్పించిన ధైద రవీందర్

*నార్కట్‌పల్లి, జూన్ 19 ప్రభాతవార్త*



ఇటీవలి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన అక్కెనపల్లి మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య దశదిన కర్మ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ హాజరై కొమ్ము యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మృతి పట్ల తవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఎంపిటిసిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, తమ గ్రామంలోనే కాకుండా సహాయం అడిగిన ప్రతి ఒక్కరికి తన వంతు సహాయంగా సేవలందించిన మంచి నాయకుడని కొనియాడుతూ ఆయనతో ఉన్న తమ సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో నాయకులు శిరబోయిన రాజు యాదవ్, శంకర్, వంశీ, వడ్డేపల్లి నర్సింహ్మా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త :*



చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు కేక్‌కట్ చేశారు. ఈకార్యక్రమంలో మేడిశెట్టి ఉమా శంకర్, ఏనుగు అంజిరెడ్డి, రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి, రంగా వెంకన్న, ఒకలా అశోక్, ఎద్దులపల్లి కృష్ణ, పోషబోయిన నరసింహ, జటా చంద్రకాంత్, దేశపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరధ ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

*వరంగల్ ప్రభాతవార్త:*

జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం వరంగల్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్‌ల సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగరీథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ౖతీ ఆపరేటర్ రోజుకు 25 నుండి 50 వరకు అప్లికేషన్లు పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపీఓలు, ఎంపీడీవోలు, డిఎల్‌పీఓ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు ప్రాథమిక విద్యపై అవగాహన

**చింతపల్లి,19జూన్,ప్రభాతవార్త:**

చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చింతపల్లి,మర్రిగూడ,నాంపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై మాస్టర్ ట్రైనర్‌లు సిడిపివో లావణ్యకుమారి, కమలబాయిలు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ హాజరై మాట్లాడుతూ చింతపల్లి, మర్రిగూడ, నాంపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు 35 మంది చొప్పున ఒక్కో గ్రూపుకు 3 రోజులు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణలో పిల్లల అభివృద్ధి ,కొత్తగా మారిన సెలబస్‌పై పూర్తి అవగాహన కల్పించి అంగన్వాడీ టీచర్ల రోజువారి పదజాలం, ఉచ్చారణలో,ప్రీస్కూల్ కరిక్యులంలోని సంభాషణ అంశాలు ,ఆంగ్లభాష ,మంచి అలవాట్లు బోధించడంలో అంగన్వాడీ టీచర్లు కీలకంగా వ్యవహరించాలన్నారు.అలాగే ప్రీ స్కూల్‌నుండి ప్రాథమిక పాఠశాలకు



మారడం సులభం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుగుణ,అంజమ్మ, యశోద,పద్మ,వసంత, విజయలక్ష్మి,జ్ఞానేశ్వరి,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మాదిగ జనసభను విజయవంతం చేయండి

**మునుగోడు,19జూన్,ప్రభాతవార్త:**



మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మాజి ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఈ నెల 7న ప్రారంభమైన మాదిగల జనసభ కార్యక్రమం జూన్ 30న మునుగోడు మండల కేంద్రానికి చేరుకోవడం జరుగుతుందని మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షులు కూరపాటి సుదర్శన్ తెలిపారు.బుధవారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం అతిపెద్ద కులమైన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలన్నారు. ఈ నెల 30న మునుగోడులో జరిగే మాదిగల జనసభను మాదిగ,మాదిగ ఉపకులాల మేధావులు,విద్యార్థులు,ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, ఓయూ అధ్యక్షులు గణేష్, జిల్లా కార్యదర్శి దండు పరుశురాం, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్రస్వామి, యూత్ అధ్యక్షులు జంగయ్య,జిల్లా నాయకులు సురేష్,గణేష్, పట్టణ అధ్యక్షులు రమేష్,రవి, ఉదయ్, కృష్ణ,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

...బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్

**చండూరు,19జూన్,ప్రభాతవార్త:**

ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 21న జరిపే యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ కోరారు.యోగసనాలు చేయడం ద్వారా శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండవచ్చన్నారు.భారీతీయు జీవన విధానంలో భాగమైన యోగాను భారత ప్రధాని ఐక్యరాజ్యసమితిలో చేసిన ప్రతిపాదనకు



అనుగుణంగా విశ్వవ్యాప్తంగా జూన్ 21న యోగ కార్యక్రమం జరపడం సంతోషదాయకమన్నారు.యోగాకు ప్రపంచ గుర్తింపు తీసుకువచ్చి పూర్వ వైభవం తెచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. యోగా కేవలం జూన్ 21వ మాత్రమే కాక నిత్యం అబ్యాసం చేయాల్సిన కార్యక్రమం అన్నారు. యోగావల్ల శరీరం, మనసు స్వాధీనంలో ఉంటా యని అన్నారు. దీనితో మానవాళి అనేక రుగ్మతలనుండి బయటపడవచ్చన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

ఏఐసిసి మాజీ అద్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, కాంగ్రెస్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, పట్టణ మహిళా అద్యక్షురాలు గుంటి స్వరూప, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్‌గౌడ్, జిల్లా ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, నాయకులు సంబోజి సునిల్, అనుమండ్ల రాజశేఖర్, మునిగాల చందుగౌడ్, మునిగాల సుధాకర్‌గౌడ్, బొడిగె తిరుపతి



గౌడ్, గోస్కుల కొమురయ్య, నిజానపురం చందు, నిట్టు వేణు, నూనేశేఖర్, దూస కైలాసం, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## బడి బాటలో విద్యార్థులకు క్రీడా పోటీలు

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాటలో బాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందేంను పాఠశాల ఫిజికల్‌డైరెక్టర్ కృష్ణ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా బడిబాటలో భాగంగా చొప్పదండి బాలుర పాఠశాలను సందర్శించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చిన పి. శ్రీహరి, బి. వైష్ణవిలను అయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మర్రిగూడ,19జూన్,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భావిభారత ప్రధాని,యువ నాయకులు ఆదర్శమైన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షులు రామదాస్ శ్రీనివాస్,మాజి జడ్పీటిసి మేతరి యాదయ్య, సీనియర్ నాయకులు రాపోలు యాదగిరి,జంగిలి రవి, ఏర్పుల శ్రీశైలం, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఐతపాక జంగయ్య,లుర్దయ్య, ప్రశాంత్, లింగారెడ్డి, ఉపనూతనల మల్లయ్య, చిట్యాల రంగారెడ్డి, రావుల రాములు గౌడ్, కాకులవరం కిరణ్‌కుమార్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్, శిలివేరీ యాదయ్య, అబ్బానబోయిన దశరథ, మాదగోని మహేష్, సిరిపంగి శ్రీనివాస్, వడ్డే వెంకటేష్,జెల్ల శంకర్,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## నేడు సర్వ సభ్య సమావేశం

**మర్రిగూడ,19జూన్,ప్రభాతవార్త:**




నేడు సర్వ సభ్య సమావేశం నిర్వహించబడుతుందని మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య, బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతనంగా ఎంపికైన ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడుతుందని,ఆయా సంబందిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ,సభ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మానుకోటను గుడుంబా రహిత జిల్లాగా మార్చాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్,జూన్19,ప్రభాతవార్త**

మహబూ బాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా తీర్చి దిద్దడంలో ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనా థ్‌కేకన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారులు, సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు రూ.57,200 విలువ చేసే 143లీటర్ల నాటు సారాయి, 1930లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో గుడుంబా స్థావరాలకు చోటు లేదన్నారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేస్తే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. మహమ్మారిలాంటి గుడుంబాకు అలవాటుపడి ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ఈ దాడుల్లో 12మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మీ చుట్టుప్రక్కల ఎవరైనా గుడుంబా తయారుచేసినా, విక్రయించినా అట్టి సమాచారాన్ని తమకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. ఈ దాడుల్లో టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, ఎస్సై అరుణ, వివిద పోలీస్ స్టేషన్‌ల సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరోడ్డు...నరకానికి రహదారి..!!

**-ఎమ్మెల్యే శ్రీహరిగారూ..**

**మారోడ్డు చూడరా..!**

**- గుంతలమయమైన**

**కుసుంబాయితండా నుంచి**

**రఘునాథపల్లి రోడ్డు**

*రఘునాథపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త) :*

ఎన్ని ప్రభుత్వాలు మారినా రోడ్డు దీనస్థితిలో మాత్రం ఎటువంటి మార్పులేదని... గుంతలమయంగా మారిన ఈ రోడ్డు నరకానికి రహదారి చూపెడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షం పడితే ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని రహదారిపై ప్రయాణించే వాహనదారులు వాపోతున్నారు. ఒక సూచన ఒక మంచి పని ఎందరికో ఆనందాన్ని పంచుతుంది.. జీవితాన్ని మలుపుతిప్పుతుంది... అలా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాల పరిధిలో ప్రస్తుతం అభివృద్ధివైపు అడుగులు వేస్తుంది. కాగా, ఆ అభివృద్ధికి



మూలం రహదారులు, ప్రయాణ మార్గాలు కారణమవుతాయంటారు. ఐతే అభివృద్ధి చెందుతున్న గ్రామాల్లో కుసుంబాయి తండా నుంచి రఘునాథపల్లి మండలకేంద్రం వరకు ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు కాల్వలుగా ఏర్పడి ఆ రహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు మాత్రం నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అదుపు తప్పితే మాత్రం అంతే సంగతి వాహనాలు ఢీకొట్టుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఈరహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామ రైతులు, గిరిజన తండా వాసులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుసుంబాయి తండా నుంచి రఘునాథపల్లి రోడ్డు దుస్థితిని చూడవా అంటూ గిరిజన ప్రాంత వాసులు ఎమ్మె ల్యేను వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోనైనా బీటీ రోడ్డుగా మారుస్తారని ఎంతో ఆశతో ప్రభుత్వానికి అండగా నిలిచామని, రఘునాథపల్లి గ్రామంతో పాటు మండలకేంద్రానికి వెళ్లాలంటే ఈ గుంతల రోడ్డుపైనే ప్రయాణం సాగించాల్సి వస్తుందని, ఈ గుంతలమయమైన దుస్థితి నుంచి మమ్ములను కాపాడే వారు లేరా అంటు ప్రజలు వాపోతున్నారు. ఏదేమైనా సంబంధిత శాఖ అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ గ్రామాలపై దృష్టిసారించి నరకయాతన చూపించే రహదారుల ఇబ్బందులను తొలగించేలా చూడాలని కోరుతున్నారు.

## వెస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేట్టిన రాజమహేంద్రనాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్ 2010 గ్రూప్-1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే రాజమహేంద్రనాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు. అక్కడినుంచి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేశారు.

**-జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీపీ..:**

వెస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం జనగామజిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం మండల యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ శ్రేణులంతా కలిసి మండలకేంద్రంలో కేక్‌కట్ చేసి రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, మండల నాయకులు గుగులోతు కొమురెల్లి, రాజ్‌కుమార్, కొలిపాక మల్లేశ్, తోటకూరి రమేష్, రంగురాజు, గౌరగల్ల బాలు, టోని, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర ఆదేశాల మేరకు బుధవారం చిల్పూర్ మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, సమన్వయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి లింగారెడ్డి, సునీల్ తీగల మహేందర్, పాశం సురేష్, రంజిత్‌రెడ్డి, గుట్ట చైర్మన్ యాదిరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, జిల్లానాయకులు మాలోతురాజ్, దార మహేందర్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, మహిళ అధ్యక్షురాలు శోభ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పవన్, మండల నాయకుడు రంగురమేష్, రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్, రాజయ్య, జమ్మయ్య, యాదగిరి, నరేష్, కిష్టయ్య, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ యువతరానికి ఆదర్శం అని, ఆయన ఆలోచనలు అనుసరమార్గమని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో నాయకులు దామెర థామస్, లూకా, గోరంతల వీరన్న, ఇంద్రారెడ్డి, ఎర్రసిద్దులు, ప్రకాశం, రవీందర్, సాయిరెడ్డి, యాకూబ్, కనకయ్య, అరుణ్‌రెడ్డి, శ్రీనివాస్, కొయ్యదరాజు, నవీన్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

*పాలకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం కొండాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు చిట్యాల వేణు, గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్‌లు తోటి వైద్య ఆర్ఎంపీగా పనిచేస్తున్న కోనేటి రమేష్ భార్య పద్మ మృతిచెందింది. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఆర్ఎంపీ పీఎంపీ మండల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి బిర్రు సోమేశ్వర్, వేముల శ్రీనివాస్, చిదురాల మహేందర్, రమేష్,గుగులోతు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*పాలకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, బీసీసెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్,మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, ముస్కు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తూ నిరసన

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబయ్యపై భౌతికదాడిని నిరసిస్తూ బుధవారం తరిగొప్పుల పంచాయతి కార్యదర్శుల మండల కమిటీ నేతృత్వంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో భౌతికదాడులు చేయడం దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల కార్యదర్శులు ఖండించారు. పంచాయతీ కార్యదర్శులు భాగ్యలక్ష్మీ, రవీందర్, అమరేందర్‌రెడ్డి, కుమార్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## యువత చేయూత

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన చింతల గాలమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించింది. గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి కుమార్తెకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో సభ్యులు భోగం అనూప్, అక్తర్, తరుణ్, బందరాజు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా





## దొండపాడు గ్రామంలో ఎన్‌హెచ్ 9 రోడ్డు విస్తరణ పనులకు రూ.20 కోట్లు మంజూరు

### 2వ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై మాట్లాడిన ఉత్తమ్

**చింతలపాలెం జూన్ 19 ప్రభాతవార్త :** ఎన్నికల్లో చెప్పిన విధంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తా అని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో రూ.20 కోట్లతో మంజూరైన ఎన్‌హెచ్ 9 డబుల్ రోడ్డు విస్తరణ పనులకు నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి దొండపాడుకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. శంకుస్థాపన చేసిన ఎన్‌హెచ్ 9 రోడ్డు 4 నెలల్లో పూర్తి చేయాలని అదికారులకు తెలిపారు. గ్రామస్థుల అభ్యర్ధన మేరకు నూతనంగా ప్రతిపాదన చేసిన దొండపాడు గ్రామంలో లిఫ్ట్ -2 ఇరిగేషన్ పథకంను ప్రభుత్వం నుండి ఆమోదం పొందేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. మరమ్మతులు అన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లిఫ్ట్‌లు అన్నింటిని నడపడానికి ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ ఆపరేటర్‌లను ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించి ప్రభుత్వమే జీతాలు ఇచ్చే విధంగా ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, తహసిల్దార్ సురేందర్‌రెడ్డి, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖ సిబ్బంది, మండలపార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మేళ్లచెరువు ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు, కుట్టు మిషన్లను పంపిణీ: ఎమ్మెల్యే



**మునగాల ప్రభాతవార్త:** కళ్యాణ లక్ష్మి చెక్కులు కుట్టు మిషన్లను పంపిణీ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేశారు. బుధవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ఉచిత కుట్టు మిషన్‌ల పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ.. పేదింటి ఆడపడుచుల పెళ్లి ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వమే కళ్యాణ లక్ష్మి చెక్కులు అందిస్తున్నట్లు చెప్పారు. నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చి మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. 14 కళ్యాణ లక్ష్మి చెక్కులు, 27 కుట్టు మిషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్ రెడ్డి, ఎంపీపీ ఎలక బిందు, నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాయ్య, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, శ్రీనివాసరావు, ఉప్పుల రజిత, జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

## మండల సభలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి





**నడిగూడెం,జూన్19, ప్రభాతవార్త :** అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలి. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కారానికి కృషి చేస్తాను. మండల అభివృద్ధికి తన వంతు సహాకారం అందిస్తానని అధికారులంతా మండల అభివృద్ధిలో భాగాస్వామ్యం కావాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది లేకుండా నడిగూడెం నుంచి రత్నవురం, నడిగూడెం నుంచి కాగితరామచంద్రాపురం వరకు రోడ్ల వెడల్పు కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రోడ్డు విస్తరణతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తొలగుతుందని ప్రజల ప్రయాణానికి సౌకర్యంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో కావాల్సిన మౌళిక సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష చేశారు. శాఖల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి గావించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అర్హులకు పథకాలు అందకపోతే గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులను సక్రమంగా అభివృద్ధి పనులకు కేటాయించాలని అన్నారు. పలువురు సభ్యులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకుని వెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని 23 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మొదటి సారిగా మండల పరిషత్ సభకు వచ్చిన ఎమ్మెల్యేను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆమె జన్మదినోత్సవ వేడుకలను జరిపారు. ఎంపీ రాహూల్‌గాంధీ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జా దీపిక యుగేందర్‌రావు, ఆర్డీవో సూర్యనారాయణ, జడ్పీటీసీ బాణాల కవితానాగరాజు, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, తహసిల్దార్ హేమమాలిని, ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కళ్యాణలక్ష్మి, పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కాసాని వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల సత్యనారాయణ, భిక్షపతి, సతీష్, సుధీర్, చలపతి, రాజేష్, రమేష్, గడ్డం మల్లేష్‌యాదవ్, దేవభత్తిని రమేష్‌ప్రసాద్, పగడాల ప్రభాకర్‌రెడ్డి, దున్న శ్రీను, పగడాల పద్మా, నీలిమ, గాంధీ, నలినిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





**తిరుమలగిరి ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 30 లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి ఖర్చులకోసం ఆసరాగా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.1,00,116 అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధా, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, వైస్ చైర్మన్ సరళ, పీఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

బాధిత కుటుంబాలను బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ గూడేపు భారతమ్మ భర్త గూడెపు ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. లక్ష్మీదేవికాలువ గ్రామానికి కప్పల రాములు, ఆకుల వెంకన్న దశదినకర్మకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా మండల కేంద్రంలో నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై కేక్ కట్ చేసి ప్రసంగించారు. 30 ఏళ్లుగా పార్టీ జెండాని మోస్తూ నికార్సైన కానంరగెస్ శ్రేణుల శ్రమ ఫలితమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, అదేవిధంగా జిల్లాలో రెండు ఎంపి సీట్లు, అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడం అన్నారు. ఇంటి ఉత్సాహంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, ఏ కష్టం వచ్చినా కబురందిస్తే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి వెంట ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, గుడిపాటి నరసయ్య, వల్లంబట్ల పూర్ణచందర్, నారగోని అంజయ్య, నిమ్మనగొటి జోజి, వంగాల సత్యనారాయణ, పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్, మారిశెట్టి మల్లేష్, కన్నబోయిన గంగరాజు, పడమటి దుర్గ, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి 1104 నిరంతరం పోరాడుతుంది

-మిర్యాలగూడ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక
-రాష్ట్ర అధ్యక్షులు వేమూరి వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి 1104 యూనియన్ నిరంతరం పోరాడుతుందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌రాష్ట్ర అధ్యక్షులు వేమూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో యూనియన్ డివిజన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఇటీవల మృతి చెందిన యూనియన్ నాయకులు సోమయాచారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన యూనియన్‌కు చేసిన సేవలనుపలువురు కొనియాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తామన్నారు. పిఆర్‌సి, ఈపిఎఫ్, జిపిఎస్ సాధన దిశగా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. మార్చి 10న యూనియన్ రాష్ట్రనాయకత్వం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి



విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి పరిష్కారించాలని కోరినట్లు తెలిపారు. 50 డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని సిఎండికి ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, లేని పక్షంలో సమస్యల సాధనకు ప్రభుత్వానికి నోటీస్ ఇస్తామన్నారు. యూనియన్ సభ్యులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్ డివిజన్ కమిటి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్యక్షులుగా ఎండి షఫీఖాన్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎస్‌కె అహ్మద్,డివిజన్ కార్యదర్శిగా గోలి నరేందర్‌రెడ్డి, అదనపు కార్యదర్శిగా మోతీలాల్‌నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుటి.జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్రకార్యదర్శి జి.సాయిబాబా, డిస్కం అధ్యక్షులు వేణు, కార్యనిర్వహణ అధ్యక్షులుఎన్.వెంకన్న, రాష్ట్ర సలహాదారు ఎస్.జనార్ధన్‌రెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి జి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, మిర్యాలగూడ సబ్ డివిజన్ లీడర్ ఎస్‌కె గౌస్‌మియా, హనుమానాయక్,రాంరెడ్డి, జానీ, బజార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త

మున్సిపాలిటీ కార్యాలయంలో ఇక నుండి ఉదయం 8:30గంటలకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని, బర్త్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మిమోసపోవద్దని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ అన్నారు. బుధవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి ఉంటుందని, ఏమైనా సమస్యలున్నట్లయితే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. బర్త్‌సర్టిఫికెట్ల కొరకు నమోదు చేసుకున్న 7రోజుల్లో ఇస్తామని,ఎవరిని నమ్మిమోసపోవద్దని, ఇతరులకు డబ్బులు ఇవ్వరాదన్నారు. ముందుగా ఇండ్లు నిర్మాణానికి అనుమతి తీసుకొని, అతర్వాత అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే కేసులు చేస్తామన్నారు. ప్రతి నిర్మాణానికి ఖచ్చితంగా



సెట్‌బ్యాక్‌ఉండాలని, అలా లేకుంటే చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిఈ వెంకన్న, టిపివో సోమయ్య, ఆర్‌ఓ కళ్యాణి, జేఏవో ధనుంజయ, టిఎంసి పోతేపాక బక్కయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీరు శ్వేతారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ అజీర్ కిరణ్, జూనియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర అధికారప్రతినిధి అభిరామ్

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త



తెలంగాణలో విద్య వ్యవస్థ మెరుగు పర్చడంతో పాటు విద్యాశాఖ మంత్రి పదవిని వెంటనే కేటాయించాలని బిజెవైఎం రాష్ట్ర అధికారప్రతినిధి చిల్లంచర్ల అభిరామ్ అన్నారు. బుధవారం స్థానిక హౌసింగ్‌బోర్డులోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేని పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యంపైకఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులతో పాటు డిప్యూటీ డిఈఓ, డిఈఓ పోస్టులు, విద్యాశాఖకు సంబంధించినఇతర పోస్టులన్నీ పూర్తిస్థాయిలో భర్తీ చేసి మెరుగైన విద్యనందించాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పెదమాం భరత్, పట్టణ ప్రధానకార్యదర్శిమేడి నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రంగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

తిప్పరారం,19జూన్,ప్రభాతవార్త:

భారత జాతీయ కాంగ్రెస్ నేత,ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి అనుముల పాండమ్మ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానావత్ భాస్కర్ నాయక్‌తో కలిసి కేక్ కట్ చేశారు.అనంతరం మిఠాయిలను, పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దార్శనికుడు రాహుల్ గాంధీ జోడో యాత్ర ఫలితంగా దేశంలో కాంగ్రెస్ బలపడిందని,అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,ఏఎంసి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,సీనియర్ నాయకులు అనంతరెడ్డి,రాంచంద్రయ్య,మార్తి భారత్‌రెడ్డి,పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనుముల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,ఫాక్స్ మాజి చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి,జానయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు పిబి రవి,బాలకృష్ణ,అవిరెండ్ల వీరయ్య,పోలగాని సైదులు,నారాయణ,తదితరులు ఉన్నారు.



## మిర్యాలగూడ వార్త

# ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. స్థానిక ఏరియా అసుపత్రిలో రోగులకు డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ చేతులమీదుగా బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం అనునిత్యం పాటుపడుతామని, మా రాహుల్‌గాంధీ ఇచ్చే ప్రతి పిలుపు మేరకు క్రమశిక్షణతోసైనికుల్లాగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ కో-కన్వీనర్ ఇరుగు మధు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్, సికిందర్, అనిల్, చక్రీ, శ్రీను, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బదిర బాలిక

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన బదిర బాలిక కొండేటి సిరి(16) తప్పిపోయినట్లు మిర్యాలగూడ వన్‌టౌన్ పోలీసులు బుధవారం తెలిపారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం బదిర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిరి ఈనెల 18న రాత్రి7గంటలకు పట్టణంలోని రాంనగర్ తడకమళ్ల ఎక్స్‌రోడ్ సరస్వతిస్కూల్ వెనుక నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బాలిక అచూకీ తెలిసిన వారు సెల్: 7075050756, 8341832531 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఫ్యామిలీ పెన్షన్ అమలు చేయాలని

## రాష్ట్ర కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్

మిర్యాలగూడ, జూన్ 19 ప్రభాతవార్త



ఫ్యామిలీ పెన్షన్ జీవోను సవరించాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ కోరారు. ఈ మేరకుబుధవారం నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డికి అం దజేసినట్లు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగులుమృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ అందించడం లేదని, అందుకు అడ్డంగా ఉన్న ఫ్యామిలీ పెన్షన్ జీవో 58ని సవరించి బాధిత కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.స్పందించిన ఎంపి రఘువీర్‌రెడ్డి సిఎం దృష్టికి సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



## సాంకేతిక వినియోగంతో మెరుగైన పనితీరు : సింగరేణి డైరెక్టర్(పా)

కొత్తగూడెం సింగరేణి, జూన్19 - ప్రభాతవార్త:

అత్యుత్తమ ఐటీ సేవలను వినియోగిస్తున్న సంస్థగా సింగరేణి జాతీయస్థాయిలో ఆవార్డును అందుకోవడం పట్ల సంస్థ డైరెక్టర్ (పా) అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే.శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నందుకు కంప్యూటర్ ఎక్స్‌ప్రెస్ అనే సంస్థ ఆవార్డును ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సింగరేణి ప్రధాన కార్యలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ (పా) ఆవార్డును సాధించిన ఐటీ అండ్ ఈఆర్‌పీ విభాగాలను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సాంకేతికత వినియోగంతో మెరుగైన పనితీరు సాధ్యపడుతుందన్నారు. సంస్థలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంతో కాగితరహిత (పేపర్‌లెస్) సంస్థగా మారాలన్నారు. అన్ని సర్క్యులర్లను ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే పనివిధానం సులభతరమవుతుందన్నారు. సాధించిన ఆవార్డును డైరెక్టర్ (పా)కు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఐటీ) జి.రామ్‌కుమార్‌రావు, ప్రాజెక్టు మేనేజర్(ఈఆర్‌పీ) హంప్రసాద్, డీజీఎం(ఐటీ)హరిశంకర్, మేనేజర్ ఈ.వేణుగోపాలరావు, డీవైపీఎం ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని భేటి

- నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అంగీకారం
- అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజలకు అందుతున్న కూనంనేని గెలుపు ఫలాలు



కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యలను కూనంనేని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై సీఎం సానుకూలంగా స్పందిస్తూ స్పష్టమైన హామీని సీఎం ఇచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కూనంనేని ప్రతిపాదించగా సీఎం రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరలోనే చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని వివరించారు. అదే విధంగా కేటీపీఎస్ తొలగించబడిన ఏబీసీ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా రైతాంగ సాగునీటి అవసరాలు తీర్చేందుకు సీతారామా ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదురొక్కంటున్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రధానంగా పాల్వంచలో 444, 117, 888, 727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం హామీ ఇచ్చారని అన్నారు. పాల్వంచ, కొత్తగూడెం బైపాస్‌రోడ్డు నియోజకవర్గంలో ప్రధాన రహదారుల నిర్మానం, ఇతర అభివృదినద పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



## అపోహాలొద్దు... పేదలకు గూడు కల్పించే బాధ్యత సీపీఐదే

- దళారులు, పైరవీకారుల పట్ల లబ్దిదారులు అప్రమత్తంగా ఉండాలి
- డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలను సందర్శించిన బృందం

కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో అర్హత పొందిన లబ్దిదారులు అపోహపడొద్దని, పేదలు, అర్హులైన లబ్దిదారులకు పాత కొత్తగూడెంలో కేటాయించిన స్థలాల్లో స్వేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేపట్టకోవచ్చని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య అన్నారు. ఈ మేరకు పాత కొత్తగూడెంలోని పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలా ప్రాంతాన్ని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సీపీఐ నాయకులు, కౌన్సిలర్ల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ... కొందరు దళారులు, పైరవీకారులు లబ్దిదారుల్లో అపోహలు సృష్టించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరిపట్ల లబ్దిదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు స్తానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రయత్నిస్తున్నారని, త్వరలో అందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఇండ్ల స్థలం మంజూరు అయిన లబ్దిదారులకు ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసే లబ్దిదారులకు అప్పగించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు, మంత్రి, ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారీ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, రమేష్, గోనె సురేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, రామారావు, గడ్డం ప్రభాకర్, జలీల్, కొత్తూరు రవి పాల్గొన్నారు.

# కొత్తగూడెం రీజియన్‌లో ముగిసిన ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ టెస్టు

- 160 మంది హాజరుకాగా రాత పరీక్షకు 86 మంది ఎంపిక
- ఏరియా జీఎం శాలెంరాజు



రుద్రంపూర్, జూన్ 19 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లో పనిచేస్తున్న 166 మంది ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టును ఏరియా జీఎం శాలెంరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని మాట్లాడుతూ... ఈ రెండు రోజులుగా జరుగుతున్న ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టులో 166 మంది ఉద్యోగులకు గాను 160 మంది ఉద్యోగులు ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫెషియెన్సీ టెస్టుకు హాజరుకావడం జరిగింది. ఇందులో 18వ తేదీన మంగళవారం నాడు 79 మంది హాజరుకాగా 38 మంది అర్హత సాధించారు. 19వ తేదీన గురువారం జరిగిన టెస్టులో 81 మంది హాజరై 48 మంది అర్హత సాధించారన్నారు. రెండు రోజుల్లో మొత్తం 86 మంది డ్రైవింగ్ టెస్టులో అర్హత సాధించి రాత పరీక్షకు అర్హులైనారని, 74 మంది డ్రైవింగ్ టెస్టులో ఫెయిల్ అయ్యారని అన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో సెలక్షన్ కమిటీ కన్వీనర్‌గా ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, సెక్రటరీగా డీజీఎం పర్సనల్ శివకేశవరావు, మెంబర్‌గా డీజీఎం యోహాన్, సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌గా ఏరియా ఇంజనీర్ ఏజీఎం దుర్గాప్రసాద్, హెడ్డాఫీస్ నుంచి కార్పోరేట్ పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ వ్యవహరించారు. అలాగే బే ఇంచార్జిలుగా సీనియర్ పీవో సంఘమిత్ర, అజయ్, ప్రాక్టికల్ టెస్టు ఇంచార్జిగా ఉపేందర్‌బాబు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇంచార్జిలుగా డీవైపీఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవో మురళి వ్యవహరించారు. టెస్టు నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా జరగకుండా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు, సెక్యూరిటీ సిబ్బంది సివిల్ డిపార్ట్‌మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్ష నిర్వహణ విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేక అభినందనలు జనరల్ మేనేజర్ తెలియజేశారు. అనంతరం అర్మత సాధించిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం రాత పరీక్ష ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్‌రావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, స్పోర్ట్స్ కో ఆరినడనేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్, కిషోర్, అరవింద్, ఉమర్, సెక్యూరిటీ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహనను పెంచుకోవాలి : సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే.శ్రీనివాస్

కొత్తగూడెం సింగరేణి, జూన్19 - ప్రభాతవార్త:



క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే చిక్సిత సులభమవుతుందని సిం గరేణి డైరెక్టర్ (పా) అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే. శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నలభైఐదు సంవత్సరాల వయస్సు దాటిన సింగరేణి ఉద్యోగుల కుటుంబసభ్యులు, మహిళా ఉద్యోగులకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ (పా) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. క్యాన్సర్‌పై అవగాహనను పెంచుకోవాలన్నారు. అనంతరం క్యాన్సర్ వైద్యులు శ్రావణి రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనను కల్పించారు. పాటించాల్సిన ఆహార నియమాలను వివరించారు.సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనంలో డిజిటల్ మెమోగ్రఫీ, అల్ట్రాసౌండ్ పరికరాలతో స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ డి.హరిణి సత్యనారాయణ రావు, సీఎంవో పి.సుజాత, ఏసీఎంవో విక్టర్ వందనం, డీవైసీఎంవో వీనీల, గైనకాలజిస్టు మాలతి, డాక్టర్ శ్రీనివాసరావు, డీజీఎం(ఐటీ) హరిశంకర్, సేవా కార్యదర్శి మునీలా, సీనియర్ పీఓ ఎం.శ్రీనివాస్, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# సమన్వయ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**త్రిపురారం,19జూన్,ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని శాఖల సమన్వయ సహకారంతో స్థానిక సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేఆయలని జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి, మండల ప్రత్యేక అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిద శాఖల మండల స్థాయి అధికారులు ,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధి,సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి అక్కడ నెలకొన్న సమస్యలపై అన్ని శాఖల అధికారుల సమన్వయ సహకారంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారని వాటిలో ప్రజా పాలన తదితర ఆర్జీలను స్వీకరించి సాధ్యమైనంత త్వరగా వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ ప్రాధ్యామ్యాలైన హరితాహారం, పారిశుధ్యం, తాగునీటి సమస్య,సీజనల్ వ్యాధుల నియంత్రణ, వర్మికంపోస్టు ,డంపింగ్ యార్డులు,ఉపాధిహామీ పనులు తదితరవాటిపై నిరంతర సమీక్ష పర్యవేక్షణ



అవసరమన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోగల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఉంపిడివో అరుణకుమారి, ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్,ఏఈలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మోహన్ గాంధీ,ఏఓ పార్వతి చౌహాన్, డాక్టర్ శశికళ, ఏపిఎం అశోక్ కుమార్, ఏపివో శ్యామల,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నూతనకల్,19జూన్,ప్రభాతవార్త:**

ఏఐసిసి అగ్ర నాయకుడు, భావిభారత ప్రధాని,పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవాంర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లను కట్‌చేసి మిఠాయిలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, మండల నాయకులు బాణాల మల్లా ండ్డి,ఇమ్మారెడ్డి, లింగారెడ్డి,చురకంటి చంద్రారెడ్డి,బద్దం వెంకట రెడ్డి,వ ఎరికం టి ం మేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, బత్తిని మురళి, కందుకూరు శ్రీకాంత్,సాబాది వాసు ,బాణాలరఘు,దామోదర్,రవి,సైదులు, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు ,భారత్‌జూడో యాత్రతో అందరినీ ఏకం చేసిన నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్‌చేసి మిఠాయిలను పంపిణి



చేశారు.ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్ అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం ప్రశాంత్‌రెడ్డి,మేడిపల్లి అశోక్,నెల్లుట్ల మహేష్, బంటు క్రాంతి, మడ్డి శ్రవణ్‌గౌడ్,జలగం గౌతంగౌడ్, ఏనుగులతల యాకస్వామి,ఉమేష్, జటంగి మహేందర్, ఎలేంద్రచారి, మల్లేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోల్క సైదులుయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచి

## ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిదేశభవిష్యత్తును మార్చేది సోషలిజం

**పెన్‌పహాడ్,19జూన్,ప్రభాతవార్త:**

ప్రపంచ మానవాళికి ముక్తి మార్గం చూపించింది కమ్యూనిజమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వ్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో రెండు రోజులపాటు జరుగనున్న సూర్యాపేట జిల్లా స్థాయి పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలో దోపిడి,పీడన వివక్షత అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయ ంగా నిలుస్తుందన న్నారు.ఎ ాలకులు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎన్నికల్లో అనేక హామీలతో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిందని ,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిన బిఆర్ఎస్‌ను ఓడించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 5 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలలో రెండు మాత్రమే అమలు చేసిందని విమర్శించారు.ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి తక్షణమే పరిష్కరించాలన్నారు.అనంతరం ఉపాధ్యా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, భారత సమాజ పరిణామ క్రమం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్‌లు మతోన్మాదంపై బోధించారు.ఈ శిక్షణ తరగతుల ప్రారంభసూచికగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం అమరవీరులకు జోహార్పించారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు




నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్‌రావు, మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి,కోట గోపి,పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ,జిల్లా కమిటి సభ్యులు దనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు, కొండమీది రాములు, నెమ్మాది లక్ష్మి,ఇరుగు రమేష్, గోపాల్ దాసు నాగయ్య, దనియాకుల శ్రీనివాస్, గోగుల సోములు, కొండేటి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ.. గత 10 ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుకున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అని అన్నారు. అటు బీజేపీకి, ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న గొప్ప నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్వేషపు మార్కెట్‌లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం అట్టడుగున్న ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిదనీ అన్నారు. జోడో యాత్ర 2.0 మొదలు పెట్టి ఉత్తర భారతదేశం యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలువురు నేతలకు ఆహ్వాన పత్రిక అందించిన డాక్టర్ వంగపల్లి

**రాజాపేట ప్రభాతవార్త:**



ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం ఆహ్వాన పత్రికను జిల్లాలోని పలువురు ప్రముఖులకు బుధవారం ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆహ్వానించి అందజేశారు. రాజాపేటలోని దేవాలయంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తాకు, రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, ఉపాధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి బిజ్జాల రమేష్‌లకు ఆహ్వాన పత్రికను అందించి ఈనెల 23వ తారీఖున ఆలేరులో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ.. ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ మాజీ టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాలతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్తా సలహా మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఐవీఎఫ్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముందుండి జిల్లాలోని పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అందించి ఐవిఎఫ్ విస్తృత సేవల గురించి వివరించడం జరిగిందని, కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

# రాజాపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట గ్రామంలో గోల్లేన నర్సమ్మ మృతి చెందగా బుధవారం కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సంగం మధు, బిర్రు సురేష్, కోయ మధు, సంగం వేణు, గొల్లనే శేఖర్, గోల్లేన స్వామి, గోల్లేన నర్సింలు, గోల్లేన నరేష్, మార్క శివ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# కొండలో దొంగతనం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన గొడుగు యాకస్వామి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన నేముం ఁకొమ్ముల రామ్మోహన్ రావు అనే వ్యక్తి వద్దా నిమ్మ తోట కౌలుకి తీసుకొని దానిలో గల రూమ్‌లో నివసిస్తున్నాడు. మంగళవారం రాత్రి రూమ్‌కి తాళం వేసి తొండలో గల సొంత ఇంటికి వెళ్లి బుధవారం ఉదయం 6 గంటలకు వచ్చి చూసేసరికి తాళం పగల గొట్టి రెండు తులాలు బంగారు, సమాసంగ్ ఫోన్, టీవీ పోయినవి అని దరఖస్తూ ఇవ్వగ వెంటనే స్థానిక ఎస్ఐ క్లూస్ టీంని పిలిపించి వేలు ముద్రలు పరి శీలిం చి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునమాని ఎస్ఐ సత్యానారాయణ తెలిపారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శాలిగౌరారంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*శాలిగౌరారం ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ.. భారతదేశానికి ఆదర్శంతమైన నాయకుడు రాహుల్ గాంధీ అని, భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాకన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమురయ్య, గూని వెంకటయ్య, ఎంపీటీసీ నక్క శంకరమ్మ మల్లేష్, మాజీ సర్పంచ్ ఇంతియాజ్, వేముల గోపినాథ్, నిమ్మల కృష్ణ, భూపతి అంజయ్య, చింత ధనంజయ, పెనుమాండ్ల నరేష్, పాకాల సతీష్, అన్నెబోయిన అనిల్, గిరి, రమేష్, బందెల శ్రీను, తోటకూరి పరుశరాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ**

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాల, కులాల ప్రలజకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, కౌన్సిలర్ తంగేళ్లపల్లి రవికుమార్, ఈరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని పలు వార్డుల్లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



పట్టణ పరిధిలోని పదవ, 26వ వార్డుల్లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించి, మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా ఉన్నటువంటి పలు వార్డులలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను తీర్చుట కొరకు అనేక ఉద్యమాలు చేపట్టి నేడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటి పని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించడమే అని అన్నారు. చెప్పిన మాట అమలు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డిని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, కాలనీ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పడిగెల ప్రదీప్, కైరం కొండ వెంకటేషన, వడిచర్ల కృష్ణ యాదవ్, మహమ్మద్ సలావుద్దీన్, జిట్టా వేణుగోపాల్ రెడ్డి, బానోత్ వెంకట్ నర్సింగ్ నాయక్, భాషాబోయిన రాజేష్, మహమ్మద్ మాటూరి బాలేశ్వర్, జిట్టా యాదిరెడ్డి, సైదుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాజీపురంలో హెల్త్ క్యాంపు నిర్వహించిన హిందూస్తాన్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో హిందుస్థాన్ సానిటరీ వెరీ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. గ్రామ ప్రజలకు జనరల్ చెకప్ చేసి మెడిసిన్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ కంపెనీ సీనియర్ మేనేజర్ రమేష్ బాబు, డాక్టర్ నికిత, పాల సంఘం మాజీ చైర్మన్ ఏదునూరి మల్లేశం, పంచాయతీ సెక్రెటరీ బట్టు స్వాతి, పిట్టల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**-ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

*రాజాపేట ప్రభాతవార్త:*





ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఎంపీపీ గోపగాని బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది అధికారుల తీరుపై ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని, ఎన్నికలయ్యాక గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజాపేట మండలంని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజవకర్గంలో మొదటి స్థానంలో ఉండేలా చేస్తానని అన్నారు. నేను ప్రజా నాయకుడిని కాదని, ప్రజా సేవకుడినని అన్నారు. ప్రజల సమస్యల విషయంలో ఎవరు అలసత్వం వహించిన ఉపేక్షించచేది లేదని హెచ్చరించారు. మండలంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ, జడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎంపీడీవో నాగవేణి, తహసిల్దార్ దామోదట్, సీఐ కొండలరావు, ఎస్సై సుధాకర్ రెడ్డి, సూపరిండెంట్ హరిత దేవి, ఎంపీఓ దినకర్, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గంధమల్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండలం గంధమల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ బుధవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు గంధమల గ్రామానికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుదగాని కిరణ్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాజాపేటలో రాహుల్ జన్మదిన వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం ప్రాంగణంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అంగన్వాడీ వన్ టూ భవిత దివ్యాంగుల స్కూల్‌లో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ చేపట్టారు. భావితరాల భావి ప్రధాని మృదుభాషి భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచాలని తపనతో ఉన్నటువంటి మహా ఉక్కుమనిషి రాహుల్ గాంధీ అని సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ మండల గ్రామ శాఖ నాయకులు, మహిళ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మేళ్లచెరువులో మిషన్ భగీరధపై ఇంటింటి సర్వే

మేళ్లచెరువు జూన్ 19 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగు నీరు సరఫరాపై ఇంటింటికి వెళ్లి సర్వే బృందం శ్రద్ధగా ఇంటింటి సర్వే కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో అజ్గర్ అలీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు ఇంటింటి సర్వేను పరిశీలించి మాట్లాడు తూ ఇంటింటి నల్లా కనెక్షన్ మిషన్ భగీరథ నీటి సరఫరా నీళ్ళు సరిపోతున్నాయా.. లేదా తదితర వివరాలు ఇంటి యజమానితో మాట్లాడుతూ వివరాలు సేకరిస్తూ నమోదు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగు నీటి సరఫరాను మండల ప్రజలందరికీ సక్రమంగా భగీరథ నీరం దించేందుకు ఈ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మేళ్లచెరువు మండలంలోని అన్ని గ్రామాల్లో 11,074 ఇంటింటి భగీరథ నీళ్ల కనెక్షన్లు ఉన్నాయని, మం డల కేంద్రమైౖ మేళ్లచెరువులో 3,556 నల్లా కనెక్షన్లు



ఉన్నాయని తెలిపారు. ఇంటింటి సర్వేకు ప్రతి కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో 20 మంది ఇంటింటి సర్వే బృందం పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 19 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,



పద్మనాభాచార్యు లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## శ్రీగణపతి స్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూన్ 19 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఆరకల గణపతిస్వామివారి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతిస్వామి వారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, పంచామృత అభిషేకములు, హారతు లు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్ శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా పేదలకు 100 కేజీల బియ్యం పంపిణీ

### - ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)



నియోజకవర్గంలోని మఠంపల్లి మండలం పెదవీడుకు చెందిన పూసపాటి నర్సింహారావు, రేవతీల చిన్న కుమారుడు రిషిత్ పుట్టినరోజు పురస్కరించుకొని 100 కే జీల బియ్యాన్ని మూడు పేద కుటుంబాలకు బుధవారం హుజూర్‌నగర్‌కు చెందిన ఓపెన్ ఐస్ సొసైటి ద్వారా అందించారు. హుజూర్‌నగర్ పట్టణంలోని దొంతగా ని భద్రమ్మ భర్త చనిపోయి ఒంటరిగా ఉంటూ ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని ఇబ్బంది పడుతుండటంతో ఆమెకు 50 కేజీల బియ్యం, అలాగే లింగగిరికి చెందిన ఇటీవల మరణించిన కోలపూడి మహేష్ కుటుంబానికి 25 కేజీల బియ్యం, అదే కాలనీకి చెందిన కుడితొట్టి కమలమ్మకు ఆపరేషన్ జరిగి ఇబ్బందుల్లో ఉండగా ఆమెకు 25 కేజీల బియ్యాన్ని రిషిత్ చేతుల మీదుగా సొసైటి సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో పూసపాటి నర్సింహారావు, జీవన్, రిషిత్‌లతో పాటు ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సులువ శ్రీను, మట్టపల్లి రవీందర్, వల్లపుదాసు కృష్ణ, కొడిమెళ్ల లక్ష్మణ్, దొంతగాని బుచ్చిబాబు, పిల్లి శివశంకర్, దగ్గుపాటి రమేష్, కలాం, సంపత్‌కుమార్, డిఎస్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ దగ్గుపాటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కటుంబానికి వితరణ

మోత్కూర్ (ప్రభాతవార్త):



ఇటీవల అనారోగ్యంతో అన్నెబోయిన(వంగ) ఉమారాణి అకాల మరణించినందున వారి కుటుంబానికి 2000-2002 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు ఒక క్వింటా బియ్యం, 15 కిలోల నూనె డబ్బాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ విద్యార్థులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కుంటల శ్రీధర్, వడాకాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ నాయకత్వమే దేశానికి శిరోధార్యం

### -వేములపల్లి మాజీ సర్పంచ్ నాగవేల్లి మధు

వేములపల్లి (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాయ బారేలి పార్లమెంట్ సభ్యుడు భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ నాయకత్వమే భారతదేశానికి శిరోధార్యమని వేములపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాగవల్లి మధు ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం స్వతంత్ర సంగ్రామ యుద్ధంలో అమరులైన త్యాగధనుల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశంలోని అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన మహానాయకుడు, భారత్ జోడో యాత్రతో తనదైన గుర్తింపును పొంది గాంధీ వారసుడిగా రాజకీయాలకు వచ్చిన రాహుల్ తనదైన మార్పుతో దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో దేశంలోని విపక్షాలను ఏకతాటిపై తెచ్చి అత్యంత బలియశక్తిగా ఉన్న బీజేపీని సమర్ధవంతంగా కట్టడి చేసిన రాహుల్ గాంధీ నాయకత్వం కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్19,(ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ అధినేత, కాంగ్రెస్ ఎం.పి రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం టిపిసిసి ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ అని కొనియాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివయాదవ్, చిరంజీవి, హన్మంతు, సోమన్న, రాజమ్మ, స్వరూప, యాకన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

కురవి,జూన్19,(ప్రభాతవార్త)

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరతచందర్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ల ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ దేశాభివృద్ధి రాహుల్‌గాంధీతో సాధ్యమన్నారు. యువత రాబోయే తరానికి రాహుల్ ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రకుమార్, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, రజనీకాంత్, అవిరె మోహన్‌రావు, జనార్ధన్‌రెడ్డి, రామునాయక్, గణేష్, వీరన్న, రాజునాయక్, సతీష్, వీరన్న, రవికుమార్, లక్ష్మణ్, వీరభద్రం, లక్ష్మయ్య, వీరన్న, విశ్వనాథం, కృష్ణమూర్తి, సుకిందర్‌రెడ్డి, భద్రయ్య, వీరయ్య, ఆనందం, శ్రీధర్, వినోద్, రవీందర్, యాకరాజు, ఉమేష్, అశోక్, శ్రీనివాస్, వినోద్‌కుమార్, నవీన్, విగ్నేష్, నాగరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో 8 గేదెలు మృతి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో విద్యుత్ వైర్లు తగిలి 8 గేదెలు బుధవారం మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం హుజూర్‌నగర్ పట్టణంలో ఈదురు గాలులతో భారీ వర్షం వచ్చింది. ఈ సందర్భంలో పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ (ఊరచెరువు) వద్ద కరెంటు స్థంభాలు విరిగి కరెంటు తీగలు కిందపడగా అవి గేదెలకు తగిలి మొత్తం 8 గేదెలు అక్కడికక్కడే విద్యుత్ షాక్‌తో చనిపోయాయి. ఇందులో పాడి రైతు పంగా నర్సింహారావుకు చెందిన 4 గేదెలు, వాగంటి వెంకన్నకు చెందిన 2 గేదెలు, ఉప్పతల శ్రీనుకు చెందిన 2 గేదెలు ఉన్నాయి. బాధితులు తమను ఆదుకోవాలని రూ.6 లక్షల వరకు నష్టం జరిగిందని తెలిపారు.



# తుంగతుర్తిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

<u>తుంగతుర్తి, జూన్ 19 ప్రభాతవార్త:</u>

ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ దేశంలో కా ంగ్రెస్ పార్టీ బలోపేతానికి అవిరామ కృషి చేసిన నాయకుడు రాహుల్ గాంధీని కొనియాడారు. దేశంలో రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర నిర్వహించడంతో నేడు కా ంగ్రెస్ పార్టీకి అనుకున్న దానికన్నా ఎక్కువ సీట్లు సంపాదించినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందుటకు కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం రామమూర్తి ఓరుగంటి సత్యనారాయణ, కొండా రాజు, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య,



కటకం రమేష్, రంజిత్, సుమన్, బొంకూరి నాగయ్య, ఎనగందుల సంజీవ, అబ్దుల్లా, అక్కినపల్లి నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి వినతి పత్రం అందించిన

## గ్రామ పంచాయతీ కార్మికులు

<u>పెన్‌పహాడ్,19జూన్,ప్రభాతవార్త:</u>

తమ సమస్యలు పరిష్కరిచంఆలని మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు మండలానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని,5 లక్షల ఇన్సూరెన్స్ పథకం అమలు ,మల్టీ పర్పస్ విధానంరద్దు,పాత కేటగిరిలను కొనసాగించాలని, ప్రతి కార్మికుడికి నెలనెల వేతనాలు చెల్లించాలని,కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని,తదితర సమస్యలను వివరిస్తూ మెమొరాండం అందజేశారు.ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ



కార్మికులకోసం తక్షణమే పోరాటం చేస్తామని ,మీకు వెన్నంటి ఉంటానని,ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పంచాయతీ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దనియాకుల శ్రీనివాస్,మండల గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షుడు రణపంగ వెంకన్న, కార్మికులు,తదితరులు ఉన్నారు.

# విమలమ్మను నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>




వలిగొండ మండలం వేములకొండ గ్రామం మాజీ ఎంపీటీసీ మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి, వేములకొండ మాజీ సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డిల మాతృమూర్తి కేసిరెడ్డి విమలమ్మ అనారోగ్యంతో హైదరాబాదులో బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>

తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాందీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మందుల సామేల్ క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో రాహుల్ జోడో యాత్ర ప్రత్యేకమైనది. ఈ యాత్ర ద్వారా దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో నార్త్ నుండి సౌత్ వరకు ఈస్ట్ నుండి వెస్ట్ వరకు దేశ నలుమూలల పేదవాని, ప్రతి సామాన్యుని బాధను అర్థం చేసుకున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన కొనియాడారు. రేపు దేశ భవిష్యత్తుకు దిక్సూచి రాహుల్ గాంధీ అలాంటి నాయకత్వం రావాలని, రాహుల్ గాంధీ జోడో యాత్ర గురించి ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణాధ్యక్షుడు పేరాల వీరేష్, మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, వైస్ చైర్మన్ సరళ, కందుకూరు అంబేద్కర్, కుదురుపాక శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

## -మండల వైద్యాధికారి డాక్టర్.సుచరిత

<u>వేములపల్లి ప్రభాతవార్త:</u>



నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వేములపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత అన్నారు. స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 20న జాతీయ నలిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేములపల్లి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఒకటి నుండి 19 ఏళ్ల వయసు గల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవడంతో రక్తహీనత తగ్గి పోషణ మెరుగుపడుతుందన్నారు. మెరుగైన మానసిక అభివృద్ధిఓ పాటు శారీరక అభివృద్ధి మెరుగైన అభ్యాసం చురుకుదనం కలగడంతో పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం మెరుగుపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల ఆరోగ్యం కోసం, ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరి ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలన్నారు.

# శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

<u>మోత్కూర్ ప్రభాతవార్త:</u>

మోత్కూర్ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ స్థానిక ఎమ్మెల్యే మందుల శ్యామూల్‌కి ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# పనులు వేగవంతంగా నాణ్యతగా పూర్తి చేయాలి

**- రూ.20 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

<u>హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 19 ప్రభాతవార్త</u>



హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి – యాతవాకిళ్లకు కొత్త డబుల్ రోడ్డు నిర్మాణ విస్తరణ పనులకు రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మ ంత్రి నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఎంపి రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రలోనే హుజూర్‌నగర్‌నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ఉంచుతానన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు లేనిచోట్ల నూతనంగా నిర్మిస్తామన్నారు. ఎన్ఎస్పీ కాలువల మీద బ్రిడ్జిలు శిధిలావస్థకు చేరాయని వాటిని వెంటనే నిదులు మంజూరు చేసి నూతనంగా నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, దొంగరి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, ఎరగాని నాగన్న, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గొర్రెల స్కీములో అవినీతి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

<u>తిరుమలగిరి ప్రభాతవార్త:</u>



గొర్రెల స్కీములు అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులను, ప్రజాప్రతినిధులను అరెస్టు చేయాలని గొర్ల, మేకల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో గొర్రెల, మేకల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమల నుండి సుమారు 100 కోట్ల అవినీతికి పాల్పడిన అధికారులను అరెస్టు చేసి వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని, ఏ స్థాయి అధికారి ప్రజాప్రతినిధులైన తక్షణమే అరెస్టు చేయాలన్నారు. రెండో విడత డీడీలు తీసి నేటికీ సంవత్సరం అయిన వారి డబ్బులు వారికి తిరిగి చెల్లిస్తామని అధికారులు చెప్పడం తప్ప డబ్బులు ఇవ్వడం లేదన్నారు. డీడీలు తీసిన ప్రతి ఒక్క గొల్ల కరుమకు 5 లక్షల వరకు అకౌంట్‌లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, చిరబోయిన సొమ్ములు, ధూపటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం

**నగర మేయర్ గుండు సుధారాణి**
**మేయర్ కమిషనర్‌ను కలిసిన మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు**
**అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ద్వారా వివరణ**
**మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను సత్కరించిన మేయర్, కమిషనర్**



పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) సమావేశ మందిరంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులకు నగరంలో చేపట్టబడి కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడబ్ల్యుఎంసి శానిటేషన్ విభాగంలో అవలంబిస్తున్న విధానాలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్టబడుతున్న పనులు స్మార్ట్ సిటీ పథకం కింద చేపట్టబడిన పనులు మెప్మా సంబంధించి స్వయం సహాయ మహిళ సభ్యులు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు తున్న వివిధ పథకాలు బల్దియా సమకూర్చుకుంటున్న ఆర్థిక వనరుల గురించి ఆయా విభాగాల ఉన్నతా ధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాల్దీవుల కౌన్సిల్ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ బల్దియా సమకూర్చుకునే ఆదాయ వనరులైన పట్టణ ప్రణాళిక, పన్నుల వసూళ్ల ద్వారా ఆర్థిక వనరులను పెంపొందించు కోవడం జరుగుతుందని, జీడబ్ల్యుఎంసి ఆదరించి అవ లంబిస్తున్న శానిటేషన్ నిర్వహణకు విధి విధానాలు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించడం జరిగిందని, ఉద్యానవన విభాగం చక్కని పని తీరును కనబరుస్తున్నదని, ఎవెన్యూ మీడియన్ బ్లాక్ ప్లాంటేషన్లతో పాటు పార్కులు నర్సరీల నిర్వహణ చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు నిధులు కేటాయిస్తున్నామని, ఇంజనీరింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి స్మార్ట్ సిటీలో భాగంగా నగర వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అధికారులు వివరించారని, ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పనితీరు అద్భుతంగా ఉందని, అన్ని విభాగాలను సమన్వయం చేస్తున్నారని, గత రెండు నెలలుగా ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికీ ఉత్తమ పనితీరును కనబరిచారని, నగరంలో 66 మంది కార్పొరేటర్లు ఉన్నారని వారు కూడా వివిధ అభివృద్ధి పనుల్లో సహకారం అందిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక వారసత్వమైన వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నగరానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వేజోన్‌లతో కనెక్టివిటీ ఉందని, గతంలోనే ఏర్పాటు అయిన ఉన్న ఎయిర్ పోర్టును తిరిగి పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్‌పై



ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి నగరం ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య స్టామ్ వాటర్ డ్రైన్‌ల లేమి అని, వాటిని నిర్మించడానికి ప్రభుత్వం టియు ఎఫ్ఐడిసి కింద రూ.250 కోట్లు కేటాయించిందని, ప్రతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని అన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పన్నుల వసూళ్లు, నీటి సరఫరా, ప్రజావాణ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఒకేచోట కేంద్రీకృతం చేసి వీక్షించి తగు సలహాలు సూచనలు అందించేలా బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)ను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను మేయర్, కమిషనర్లు శాలువాతో సత్కరించి పూలమొక్కలను అందించారు. అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు మేయర్, కమిషనర్లతో పాటు ఉన్నతాధికారులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు నగరంలో అవలంబిస్తున్న అత్యున్నత పద్ధతులను క్షేత్ర స్థాయిలో రాంపూర్ బయో మైనింగ్ ప్లాంట్‌ను, ప్రగతి నగర్‌లో మురుగు నీటి శుద్ధికరణ కేంద్రాన్ని పరిశీలించారు. తమ దేశంలో వీటి అమలుకు సహాయ సహ కారాలు అంది చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులతో పాటు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, పిఆర్ఓ ఆయూబ్ అలీ, సిఎంహెచ్ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారావు, రవీందర్, డిసి పి.ప్రకాశ్ రెడ్డి, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఒలేటి పాల్గొన్నారు.

# గర్భిణీలు,చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**- అంగన్‌వాడీకేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అంగన్వాడీల్లో గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో అంగన్‌వాడీ కేంద్రాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదుశాతం పెరగాలన్నారు. కొత్తగా పిల్లల నమోదును పెంచాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలలో టీచర్లు, సిబ్బంది ప్రతీరోజు తప్పనిసరిగా హాజరుకావాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారుల స్క్రీనింగ్, బరువును అత్యంత జాగ్రత్తగా కొలవాలని, ఈ నెల 29వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని, జిల్లాలో 0-5ఏళ్ల చిన్నారులు 23,777మంది ఉన్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే ఆహారంపట్ల అవగాహన కల్పించాలని సూచించారు. యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించి ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని సీడీపీవోలను ఆదేశించారు. చిన్నారుల బరువుపై సూపర్వైజర్‌లు, ప్రాజెక్టు అధికారులు ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్లు, పాలు, కూరగాయలు తదితర వాటిపై నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను, స్టాక్‌ను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు అల్ఫాబెట్లు, నంబర్‌లను, హ్యాండ్‌రైటింగ్ బేసిక్ విద్యను నేర్పించాలని, ప్రాథమికంగా ఐదు కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయల మొక్కలను నాటి పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడాన్ని నిషేధించాలని, దానిపై సర్టిఫైడ్ నివేదికను సమర్పించాలని సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులకు స్పష్టం చేశారు. సఖి కేంద్రాల్లో నమోదయ్యే కేసులను పరిశీలించి బాలిక సంరక్షణ నేపథ్యంలో గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం గావించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో డీడబ్ల్యుఓ జయంతి, డీసీపీఓ రవికాంత్, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి, ఫ్లోరెన్స్ సూపర్‌వైజర్లు, పోషణ్ అభ్యాన్ సిబ్బంది, సఖి సిబ్బంది, బాలల పరిరక్షణ సిబ్బంది, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఎఫ్ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక సిఈఓ ఉద్యోగానికై ధరఖాస్తులు

నెల్లికుదురు, ప్రభాతవార్త

మండలంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల తాత్కాలిక ముఖ్యకార్య నిర్వాహణ అధికారి( సిఈఓ) ఉద్యోగం కొరకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎఫ్‌పిసి చైర్మెన్ కాలేరు రమ,వెలుగు ఏపిఎం వరదయ్య ఒ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ ఉద్యోగానికై అభ్యర్ధుల వయస్సు 35సం.లోబడి,ఏదేని గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్,అగ్రికల్చర్ మార్కెటింగ్,అగ్రికల్చర్ డిప్లమ,అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్‌మెంట్ తత్సమాన కోర్సులో అర్హత కలిగి,ఒక్క సంవత్సరం వ్యవసాయ అనుభవం కలిగి ఉండాలన్నారు.ఎఫ్‌పిసి షేర్ కలిగిన మహిళా సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూన్ 24లోపు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు పత్రాలను అందచేయాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## పీజీటీ-బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పనిచేయుటకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పీజీటీ – బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఈడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉన్నవారు, భోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో జనగామలో సంప్రదించగలరని, దరఖాస్తులను ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 4.30గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎఫ్-25 నందుగల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించా లన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 నంబరులో సంప్ర దించాలన్నారు.

## సికిల్‌సెల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కురవి, ప్రభాతవార్త



సికిల్‌సెల్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు విరాజిత అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత, కీళ్ల నొప్పులు, పెరుగుదల లోపం, దృష్టిలోపం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించి సికిల్‌సెల్ పరీక్ష చేయించుకోవాలన్నారు. 40ఏళ్ల వయసు లోపు ఉన్న వారు ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో వీరబాబు, ఎంపివో విజయలక్ష్మి, నర్సులు అనురాధ, రవిత, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించాలి : విద్యుత్ సిఎండి

నెల్లికుదురు, ప్రభాతవార్త



ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు అందించాలని టిజిఎన్ పిడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి విద్యుత్ అధికా రులకు దిశా,నిర్దేశం చేశారు. బుధవారం మండ లంలోని నల్లగుట్ట తండాలో చేపడుతున్న విద్యుత్ పనుల పురోభివృద్ధిని పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నిర్వహణను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరం విద్యుత్‌ను ఏలాంటి కోతలు లేకుండా (అంతరాయం) అందించాలని,విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ప్రతి ఉద్యోగి ఎప్పటికప్పుడు అన్వేషిస్తుండాలని పలు సూచనలు సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జీఎం వరంగల్ రాజు చౌహాన్,ఎస్ఈ మహబాబ్ జె నరేష్,డిఈ టెక్ సిఎండి అనిల్ కుమార్,డిఈ ఆపరేషన్ తొర్రూరు జి మదుసూదన్,డిఈ ఆపరేషన్ మహబాద్ విజయ కురమార్, నెల్లికుదురు ఏఈ సింధు,బార్గవి,సబ్ ఇంజనీర్ హరీష్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం



ఐటిఐ కళాశాల భవన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

మన రాష్ట్రంలో 65 ప్రభుత్వ, 225 ప్రైవేట్ ఐటిఐ క ళాశాలలు ఉన్నాయని, ఈ కళాశాలల్లో 32 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఏడాది మొత్తం 76,900 మంది విద్యార్థులు ఐటిఐ శిక్షణ పొందుతున్నార ని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కొత్తగా సోలార్ టెక్నిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి నూతన కోర్సులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. హుజూర్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్న ఐటిఐ కళాశాలలో 40 ఎలక్ట్రికల్, 40 ఫిట్టర్, 48 డ్రాఫ్ట్‌మెన్ సివిల్, 40 వెల్డర్ కోర్సుల సీట్లు ఉన్నాయని తెలిపారు. ఐటిఐ కళాశాలలో ప్రతినెల 2వ సోమవారం అప్రెంటిస్ మేళా నిర్వహించడం జరుగుతుందని, అప్రెంటిస్ శిక్షణ కోసం విద్యార్థులకు నెలకు రూ.8 వేల నుంచి రూ.11,500లు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందనా న్నరు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాలన కాలంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంచి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఐటిఐ కళాశాలలో టాటా టెక్నాలజి సంస్థ ద్వారా ఆధునాతన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కృషి చేస్తున్నా మన్నారు. హుజూర్‌నగర్‌లో ఇండ్లు లేని నిరు పేదలకు 2,160 సింగిల్ బెడ్ రూం ఇండ్లు అక్టోబర్, నవంబర్ నాటికి పూర్తి చేసి అందజేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా అర్హులైన పేదలను గుర్తించి పార దర్శకంగా అవినీతికి ఆస్కారం లేకుండా ఇండ్లు కేటాయించడం జరుగుతుందనా న్నరు. నియోజకవర్గంలోని రైతుల కోసం లిఫ్టుల సామర్థ్యం పెంచి ప్రతి ఎకరాకు నీరు అందేలా కృషి చేస్తున్నామన్నారు. హుజూర్‌నగర్‌లో రూ.కోటితో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంపి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఓటర్లు లక్షకుపైగా మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించారని, ఈ ఎన్నికకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు స్థా నిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కోసం ఐటిఐ కళాశాల మంజూరు చేయడమే కాకుండా ఈరోజు భవన నిర్మాణం కోసం శంకుస్థా పన చేయడం అభినంద నీయమన్నారు. మంత్రి ఉత్తమ్ దొరకడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు జిల్లా కలెక్ట ర్ సిహెచ్. ప్రియాంక, ఉపాధి కల్పన డిప్యూటీ డైరెక్టర్ రాజా, అసిస్టెంట్ డైరెక్టర్ కెవి.చంద్రశేఖర్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.గోపాల్‌నాయక్, ఐటిఐ కళాశాల ల ప్రిన్సిపాల్స్ గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, వెంకన్న, శంకరయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, సాముల శివారెడ్డి, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ఓ.ఎస్‌డి రహీం, మోతీలాల్ నాయక్, కౌన్సిలర్లు మంగమ్మ, జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, ముశం సత్యనారాయణ, మన్సూర్ అలీ, అయిల వెంకన్నగౌడ్, ఎల్ల విజయ్, కుక్కడపు మహేష్‌గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో తహసిల్దార్‌పై ఆగ్రహం



సీనియర్ అసిస్టెంట్ యాదగిరి తీరుపై పలువురు విమర్శలు

కుంట భూముల కబ్జా, అక్రమ ఇసుక రవాణా, మట్టి తరలింపుపై సభ్యుల నిలదీత

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఫిర్యాదు, సమాధానం ఇవ్వలేక మౌనంగా ఉండి పోయిన తహసిల్దార్

**రాజాపేట ప్రభాతవార్త:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల ప్రజా పరిషత్‌లో నిర్వహించిన సమావేశంలో తహసిల్దార్ దామోదర్ యాదవ్ నిర్లక్ష్య పనితీరుపై మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన జరిగిన జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజాపేట ఎంపీటీసీ దావేదల్లి రాజు, పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలోని దూది వెంకటాపురం, సోమిరెడ్డి, కుంట ఆక్రమణకు గురైందని, మండలంలో అక్రమ ఇసుక రవాణా, మట్టి రవాణా, చెరువులు కుంటల్లో అక్రమన దారులు మట్టి తరలిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుండ్రంతో మండల ప్రాదేశిక సభ్యులు తహసిల్దార్ దామోదర్‌ను నిలదీశారు. ఇట్టి విషయంపై తన కిందిస్థాయి అధికారులు తన మాటను బెకాతరు చేస్తున్నారని పొంతనలేని సమాధానం చెప్పడంతో తహసిల్దార్‌పై మరోసారి మండిపడ్డారు. దీంతో ఏమి సమాధానం చెప్పకుండా తహసిల్దార్ మౌనంగా కూర్చున్నారు. ఇట్టి విషయాన్ని ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన విప్ రైతులకు నష్టం కలిగించే ఎటువంటి పనులైన తక్షణ చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ దామోదర్‌ను ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూన్ 19:** జిల్లా ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ జిల్లా పోలీసు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఫిర్యాదుదారుని వినతులను పరిశీలించి సమస్యల పట్ల చట్ట పరిధిలో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు అండగా ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. జిల్లా ప్రజల సమస్యల పట్ల నిర్భయంగా తన కార్యాలయానికి రావాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

# అభివృద్ధితో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా

– మంత్రి ఉత్తమ్

– రూ.20 కోట్లతో నిర్మించే రహదారి పనులకు శంకుస్థాపన

– జాన్ పహాడ్ లిఫ్ట్ పనులు పరిశీలిస్తా

నేరేడుచర్ల జూన్ 19 ప్రభాతవార్త : అదికారం ఉన్నా లేకపోయినా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు తన హయాంలోనే జరిగాయని ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి విషయంలో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని రాష్ట్ర పౌరసరఫరాలు, ఇరిగేషన్ శాఖ మ ంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం చిల్లేపల్లి గ్రామంలో చిల్లేపల్లి – సోమారం గ్రామం వరకు రూ.20 కోట్లతో నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎంతోకాలంగా చిల్లేపల్లి – సోమారం రహదారి విస్తరణ కోసం ఈ ప్రాంత ప్రజలు ఎదురు చూశారని వారి కోరిక నెరవేర్చడంతో సంతోషంగా ఉందన్నారు. గిరిజన భూములకు సాగు నీరందించేందుకు నిర్మిస్తున్న జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను త్వరలో పరిశీలిస్తా నా న్నరు. నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపుకై లక్షకుపైగా నియోజకవర్గ ప్రజలు మెజార్టీ అందించి గెలిపించారని పేరు పేరుగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ అడుగులో అడుగు వేసుకుంటూ ఈ ప్రాంత ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పార్లమెంట్‌లో తన గళాన్ని వినిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్ష ం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:** ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ పుట్టిన వేడుకలను బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కౌన్సిలర్లు బొజ్జ శంకర్, సమద్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, మారగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత తంబాకు ప్యాకెట్లు స్వాధీనం

**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్డు వద్ద నిషేధిత తంబాకు ప్యాకెట్లు తరలిస్తున్న డీసీఎం కంటైనర్ను రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వైజాగ్ నుండి నల్గొండకు అక్రమంగా డీసీఎం వాహనంలో తంబాకు ప్యాకెట్లను తరలిస్తున్నట్లు తెలిపారు. వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందన్నారు. వాటిని పరీక్షల నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.